

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 19 మే 2025 పేజీలు 8


# అంతా గోల్ మాల్ గోవిందా..



**బ్యాంకర్లు, డ్వాక్రా సంఘాల చేతివాటం**

**అక్రమాలకు త్వరలో ప్రభుత్వం చెక్**

**ఒక్కో సభ్యురాలికి రూ.10వేల నుంచి రూ.లక్ష వరకూ రుణం**

**త్వరలో కొత్త యాప్ అందుబాటులోకి**

**అన్ని రకాల చెల్లింపులు యాప్ ద్వారానే ప్రభుత్వం కీలక నిర్ణయం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డ్వాక్రా మహిళలకు సంబంధించి రుణాల చెల్లింపుల్లో సిబ్బంది, బ్యాంకర్లు చేస్తున్న మోసాలు ఎక్కువగా వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇదివరకు డ్వాక్రా సభ్యులు రుణ వాయిదాలను సంఘం లీడర్‌కి గాని, వీఓఏలకుగానీ, ఇచ్చి చెల్లింపులు చేసే విధానానికి చెక్ పెడుతూ వారే డబ్బులు కట్టేసే విధంగా సరికొత్త యాప్‌ను తీసుకురానుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన కసరత్తు దాదాపుగా పూర్తయింది. యాప్ నిర్వహణకు కూడా క్షేత్ర్థాయిలో పరిశీలిస్తున్నారు. ఒకటి, రెండు నెలల్లోనే దీన్ని అమల్లోకి తీసుకురానున్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు కూటమి సర్కార్ త్వరలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. రుణ వాయిదాల చెల్లింపుల సమయంలో జరుగుతున్న అవకతవకలు, మోసాలు, చేతివాటాల వల్ల రూ.లక్షల్లో నగదు పక్కదారి పట్టేది. వీటన్నింటికి చెక్ పెట్టేందుకు సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ యాప్ వినియోగంలోకి వస్తే ప్రభుత్వం బ్యాంకులింకేజీ, నిధి వంటి రుణాలతో సభ్యులకు చేయూత అందుతోంది. నిధిరుణాలు పొందిన వారు ఎవరికి వారే వాయిదాలు చెల్లించేలా త్వరలో ప్రత్యేక పేమెంట్ యాప్ అందుబాటులోకి రానుంది.

**సెల్ఫోన్ నుంచే నేరుగా డబ్బులు చెల్లించేలా ప్రణాళికలు...**

తిరుపతి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) తిరుపతి నగర పాలక సంస్థ పేదరిక నిర్మూలన పథకం (మెప్మా) పరిధిలో సుమారుగా 15వేల సంఘాల్లో సుమారుగా 1.5 లక్షల మంది సభ్యులున్నారు. వీరు ఏటా రూ.వందల కోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా రుణం తీసుకుంటున్నారు. తీసుకున్న అప్పును నెలవారీ రుణ వాయిదాల్లో బ్యాంకు కు వెళ్లి తిరిగి చెల్లింపులు చేస్తున్నారు.చాలా సంఘాల్లోని సభ్యులు తాము కట్టాల్సిన రుణవాయిదా మొత్తాన్ని సంఘంలీడరికి గానీ, వీఓఏలకు

మిగతా 2లో



## స్వర్ణరథంపై ఊరేగిన కల్యాణ వేంకటేశ్వరుడు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామివారి స్వర్ణరథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీవారి ఉత్సవర్లను వసంత మండపానికి వేంచేపు చేసి ఆస్థానం చేపట్టారు. మధ్యాహ్నం 2నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు,

మిగతా 8లో

### వ్యవసాయ మార్కెట్ యార్డులో

## సౌకర్యాల కల్పనేదీ..?

**కనీస వసతులు లేక అల్లాడుతున్నరైతులు... ఏటా కోటికి పైగా ఆదాయం**

**పుంగనూరు మార్కెట్ యార్డు అసౌకర్యాలకు నిలయం**

పుంగనూరు, మేజర్‌న్యూస్:

పుంగనూరు మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు కల్పనగా మిగులుతున్నాయి. మార్కెట్ అధికారులు ఆదాయంపై చూపుతున్న శ్రద్ధ వసతులు కల్పించడంలో చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు కనీస సౌకర్యాలు లేక మార్కెట్ యార్డులో అల్లాడుతున్నారు. రెక్కల కష్టాన్ని నమ్ముకుని ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్న నేడు అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్ యార్డులో తలదాచుకునే అవకాశం

మిగతా 2లో





### కుప్పంలో ముగ్గురు పిల్లల మృతిపై

## సీఎం చంద్రబాబు విచారం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం దేవరాజపురం గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు ఆడుకుంటూ నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే కుటుంబానికి చెందిన చిన్నారులైన గౌతమి, శాలిని, అశ్విన్ నీటికుంటలో దిగి ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డలమృతితో తీవ్ర శోకంలో ఉన్న వారి తల్లిదండ్రులకు సిఎం సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

### నీటి గుంటలో పడి

## ముగ్గురు చిన్నారులు మృతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దేవరాజపురం పంచాయతీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కుప్పం మండలం, దేవరాజపురం పంచాయితీ పరిధిలో ప్రమాదవశాత్తు ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలవరం రేపింది. స్థానికుల వివరాల మేరకు తమ పంచాయితీ వాసులైన తిరుపతి,వరలక్ష్మిల, కుమార్తె గౌతమి (7), రాజ,సుమతిల కుమార్తె సాలిని(6), శరవణ, యశోదల కుమారుడు అశ్విన్(7) స్థానికంగా ఉన్న నీటికుంటలో ప్రమాదవశాత్తుపడి ప్రాణాలు విడిచినట్టు తెలిపారు. చిన్నారుల మృతదేహాలను సుశీల వారి కుటుంబ సభ్యుల ఆర్తనాధాలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇక ఈ ఘటనతో తల్లి దండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న చిన్నారులు ఇక లేరని గుండెలు

మిగతా 2లో







## నీటి గుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి

(మొదటిపేజీ తరువాయి)



బాదుకుంటున్నారు. తల్లిదండ్రుల గర్భశోకం చూసి గ్రామస్తు లు కంటతడి పెట్టారు. వెంటనే స్థానికులు సమాచారాన్ని కుప్పం పోలీసులకు అందజేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు. చిన్నారుల మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక : కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు, డివిజనల్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి ప్రారంభించి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో అందరు జిల్లా అధికారులు కలెక్టరేట్ నందలి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్‌కు సంబంధిత అన్ని శాఖల అధికారులు సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## క్రీడాకారులకు ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్

### రాష్ట్ర శ్యాప్ చైర్మన్ రవి ప్రకాష్ నాయుడు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి ఉద్యోగాల్లో ఎలాంటి రాత పరీక్షలు లేకుండా మూడు శాతం ఉద్యోగాలు కేటాయిస్తు న్నట్లు రాష్ట్ర చైర్మన్ రవినాయుడు తెలిపారు. అండర్ ఫోర్టీన్ బాస్కెట్బాల్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పిఈఎస్ స్కూల్లో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు శాతం ఉద్యోగాలు ఎలాంటి రాత పరీక్షలు లేకుండానే క్రీడాకారులకు కల్పిస్తున్నట్లు ప్రకటించిందని ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం అన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు పిఈఎస్ పాఠశాలలో జరిగిన పదవ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో విజేతలు గా తూర్పుగోదావరి జిల్లా , బాల బాలికల జట్లు ఉండగా, రనర్స్‌గా, చిత్తూరు, అనంతపురం జిల్లా బాలబాలికల జట్లు నిలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎమ్మెల్సీ బి.ఎన్.రాజ సింహులు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెంగల్రాయనాయుడు, బాస్కెట్బాల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌టిఎస్ జై ప్రకాష్ నాయుడు, కార్యదర్శి జి చక్రవర్తి పాల్గొన్నారు.

## మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులుగా తేజ



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని తగ్గువారిపల్లి గ్రామానికి చెందిన తేజను మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులుగా ఆదివారం మండల నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్‌పీ.ధరణినాయుడు నియమించారు. మండల టీఎన్ఎస్ఎఫ్ నూతన అధ్యక్షుడు తేజ మాట్లా డుతూ మండలంలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తను కలుపుకొని పార్టీని మరింత అభివృద్ధి దిశగా నడుపుతానని, పార్టీని మరింత బలోపేతం చేస్తానని తేజ తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, బంగారు పాలెం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎన్ పీ జయ ప్రకాష్ నాయుడు, నూతన అధ్యక్షులు ఎన్ పీ ధరణి నాయుడు, జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, తగ్గువారిపల్లి వైస్ సర్పంచ్ లోకనాథ నాయుడు, సింగల్‌విండో మాజీ అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, నవీన్, దుర్గలకు, నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల తెలుగు యువత అధ్యక్షులుగా బాలసుబ్రమణ్యం

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలివారిపల్లి గ్రామానికి చెందిన బాలసుబ్రమణ్యంను మండల తెలుగు యువత అధ్యక్షులుగా ఆదివారం మండల నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్‌పీధరణి నాయుడు నియమించారు. మండల నూతన తెలుగు యువత అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మండలంలో యువత ను కలుపుకొని పార్టీని మరింత అభివృద్ధి దిశగా నడుపుతానని, పార్టీని మరింత బలోపేతం చేస్తానని బాలసుబ్రమణ్యం తెలిపారు. తనకు ఈపదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్, బంగారుపాలెం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్య క్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు, నూతన అధ్యక్షులు ఎన్‌పీ ధరణి నాయుడు, ఎన్‌పీ విక్రం,జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు కోకా ప్రకాష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## అంతా గోల్ మాల్ గోవిందా..

(మొదటిపేజీ తరువాయి)

గానీ ఇచ్చి కట్టిస్తున్నారు. అసలు కథ ఇక్కడే మొదలౌవుతుంది అవకతవకలకు అవకాశం ఏర్పడుతోంది. కొన్నిచోట్ల సభ్యుల నుంచి తీసుకున్న మొత్తాన్ని వారు బ్యాంకుల్లో సక్రమంగా జమ చేయడం లేదు. సొంత అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇలా ఏడాదికి పైగా బ్యాంకుల్లో కట్టకుండా అక్రమాలు జరిగిన ఉదంతాలు బయటపడుతున్నాయి. దీన్ని అరికట్టేందకు సభ్యురాలు తన రుణ వాయిదా మొత్తాన్ని సెల్ఫోన్ నుంచే నేరుగా చెల్లించేలా యాప్ ను రూపొందించనున్నారు. అన్నింటికి చెక్ పెట్టేలా ప్రభుత్వం ఈ యాప్ తీసుకురానుంది, జరుగుతున్న మోసాలకు, ఎదుర్కొంటున్న సమస్యలకు, సమయం వృథాకు అన్నింటికి యాప్ తో పరిష్కారం చూపబోతోంది. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు బ్యాంకు లింకేజి, నిధి రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా స్ట్రాంగ్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. అందుకే ఏలాంటి ఇబ్బంది లేకుండా రుణం తీసుకున్న మహిళలే నేరుగా ఆన్లైన్ పేమెంట్స్ చేసేలా ప్రత్యేక పేమెంట్ యాప్‌ను తీసుకొస్తోంది. రుణం మంజూరు కూడా డిజిటల్గానే.. కొన్ని సందర్భాల్లో సభ్యులకు తెలియకుండానే వారి పేరు మీద వేరోకరు రుణాన్ని తీసుకుంటున్నారు. ఈ తరహా మోసాలను కూడా అరికట్టేందకు సభ్యురాలి బయోమెట్రిక్ ద్వారానే రుణాన్ని అందించేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. ఏ అవసరం కోసం రుణాన్ని తీసుకుంటున్నారో దానికి సంబం ధించిన రెజెల్యూషన్ కూడా డిజిటల్ విధానంలోనే తయారు చేయిస్తున్నారు. ప్రతి సంఘానికి ఒక యూనిక్ ఐడీని కేటాయిస్తు న్నారు. ఈనంబర్ ను రెజెల్యూషన్ పరిశీలించి బ్యాంకర్ రుణం మంజూరు చేస్తారు. ఒక్కో సభ్యురాలికి పదివేల నుంచి లక్ష రూపాయల వరకు రుణం అందజేస్తారు. దీన్ని వాయిదాల్లో రెండేళ్లు లేదా మూడేళ్లలో చెల్లించాలి. ఈ వాయిదాలు చెల్లించే బాధ్యతను ఆయా గ్రూప్ లీడర్లకు అప్పగిస్తుంటారు. అయితే వాళ్లు సరిగా చెల్లించడం లేదు.ఏదో ఒక రోజు తెలిసి మొత్తం గందరగోళం అవుతుంది. తర్వాత రుణం పేరుకుపోయి లబ్ధిదారులు లబోదిబోమంటున్న పరిస్థితులు మనం నిత్యం చూస్తునే వున్నాం, మోసాలకు చెక్ చెప్పేలా యాప్ డిజైన్ ఇలాంటి వాటికి పూర్తిగా చెక్ పెట్టేందుకే యాప్ ఆలోచన చేస్తోంది ప్రభుత్వం. ఇకపై ప్రతి పైసాకు కచ్చితమైన లెక్క ఉండేలా ప్రజల డబ్బులు సక్రమంగా బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా జాగ్రత్త పడుతోంది. ఈ యాప్ మహిళలు తమ మొబైల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకొని గ్రూప్ ఖాతాలో ఎంత నగదు ఉంది. ఎంతమంది చెల్లిస్తున్నారు. ఇంకా ఎవరు చెల్లించడం లేదనే విషయాలు తెలుసుకోవచ్చు. దీని వల్ల పారదర్శకత పెరుగుతుందని అక్రమాలకు ఆస్కారం ఉండదని చెబుతోంది ప్రభుత్వం.



### ఫోన్ లోనే నేరుగా మహిళలకు చెల్లింపుల మేసేజులు

ఈ యాప్లో చెల్లింపుల చేసినప్పుడు నేరుగా ఆయా మహిళల ఫోన్లకేమెసేజ్లు వస్తాయి. ఇప్పుడు వాడుతున్న డిజిటల్ చెల్లింపుల యాప్ల మాదిరిగానే ఈ రాబోయే యాప్ కూడా ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే మహిళలు ఈ బ్యాంకు రుణాలను పేటీఎం ద్వారా చెల్లిస్తుననారు. కానీ ఇది పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. ఇప్పుడు యాప్ అందుబాటు లోకి వస్తే పెద్ద ఎత్తున ప్రచారం కల్పించనుంది ప్రభుత్వం. అందరూ విధిగా యాప్ ను వాడుకునేలా ప్రోత్సహిస్తారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన యాప్ కాబట్టి అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది ప్రభుత్వం. అందుకే యాప్ రావడం కాస్త లేట్ అవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. లేకుంటే ఎప్పుడో రావాల్సింది అంటున్నారు. తిరుపతి ఉమ్మడి జిల్లాలో " స్వయం సహాయక సంఘాలకు నిధి రుణాల మంజూరుకు సర్కార్ చర్యలు చేపడుతోంది. ఆయా గ్రూపుల పరిధిలోని స్వయం సహాయ సంఘాల అవసరాన్ని బట్టి ఒక్కో సభ్యురాలికి ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంట్ ఛార్జీలు, ఇతర ఫీజులు లేకుండా రూ.10,000ల నుంచి రూ.లక్ష వరకు రుణాలిస్తున్నారు. రూ.50,000ల రుణం తీసుకుంటే 24 వాయిదాల్లో అంతకు మించి దాటితే 36 వాయిదాల్లో తిరిగి బ్యాంకులకు చెల్లించాలి. ప్రస్తుతం సంఘాల సభ్యులు రుణాల చెల్లింపులను పేటీఎం ద్వారా చెల్లింపులు చేస్తున్నారు.

### త్వరలో కొత్త యాప్ అందుబాటులోకి

కొత్త యాప్ అందు బాటులోకి వస్తే నేరుగా ఈ యాప్లోనే చెల్లింపులు చేయొచ్చు. పారదర్శకతతోపాటు చెల్లింపుల్లో అవకతవకలకు తావులేకుండా ఉంటుంది. నెలవారీ వాయిదా లను నగదు రహితంగా ఆన్లైన్లో చెల్లించవచ్చు. చెల్లింపులు చేసిన వెంటనే మొబైల్ కి సంక్షిప్త సందేశం వస్తుంది. వాయిదా సొమ్ము స్వాహా చేసే ఆస్కారం ఉండదు. లావాదేవీలకు సంబంధించిన మొత్తం సమాచారం యాప్లో చూసుకోవచ్చు.యాప్ అందుబాటులోకి వస్తే పారదర్శకత పెరుగుతుందని అందరూ భావిస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డులో సౌకర్యాల కల్పనేదీ..?

(మొదటిపేజీ తరువాయి)

లేక అల్లాడుతున్న ఘటన పుంగనూరు మార్కెట్ యార్డ్‌లో చోటుచేసుకుంది. మండీ రూముల బాడుగలు వారపు సంతగేటు నగదు మాత్రమే రూ. కోటికి పైగా ఆదాయం సమకూరుస్తున్నప్పటికీ అధికారులు మాత్రం కనీస వసతులు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు పుంగనూరు ఏఎంసీ మార్కెట్ పదహారు ఎకరాల 26 సెంట్ల విస్తీర్ణం కలిగి ఉంది మార్కెట్లో 72 మండీలు ఏర్పాటు చేశారు ఈ మార్కెట్ నుండి ప్రధానమైన పంట టమోటా ఆంధ్ర రాష్ట్రంలోని వైజాగ్ అనకాపల్లి విజయవాడ గుంటూరు మహారాష్ట్రలోని ఒరిస్సా చతిస్గడ్ తమిళనాడులోని చెన్నై కోయంబత్తూర్ వేలూరు గుడియాతం తదితర ప్రాంతాలకు రోజుకు వందల టన్నులు ఎగుమతి చేస్తుంటారు ఇవే కాకుండా ప్రతి వారం వారపు సంత నిర్వహించి పశువులు మేకలు గొర్రెలు పొట్టేలు అమ్ముకునే వారు గేటు చెల్లించి రైతులు సంతలో తమ పశువులను అమ్ముకునేందుకు వస్తుంటారు ఇలా నగదు చెల్లించిన పాడి రైతులకు మార్కెట్ యార్డ్ లో కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పశువులకు నీళ్ల తొట్లు అలంకారప్రాయంగా మారిపోయాయి ఈ తొట్లో నీళ్లు నింపకుండా మార్కెట్ కమిటీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటిని వినియోగించకుండా తాళం వేసి దీర్ఘకాలికంగా తాళం తీయకపోవ డంతో గేట్ల వద్ద పిచ్చి మొక్కలు మొలసి అపరిశుభ్రంగా దర్శన మిస్తున్నాయి మార్కెట్లోలో రోడ్లు కూడా గుంతలు పడి వాహనాలు తిరగాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్కెట్ యార్డ్‌లో ఉద్యోగులు ఒక సెక్రటరీ ఒక సూపర్వైజర్ బ్లీడ్ క్లర్క్ జూనియర్ సూపర్వైజర్లు 10 మంది ఒప్పంద ఉద్యోగులు ఐదు మంది, వాచ్మెన్ నలుగురు మొత్తం 24 మంది ఉన్నప్పటికీ కనీస వసతుల పై ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని విశ్రాంతి కోసం రైతులకు ప్రత్యేక గదులు, సిసి రోడ్లు ఏర్పాటు మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు.



## మద్యం మత్తులో భార్యను హతమార్చిన భర్త

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని మడపలం గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఓ భర్త తన భార్యతో గొడవపడి క్షణికావేశంలో ఆమెను హత మార్చాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మద్యం మత్తులో భార్యను హత్య చేసిన ఘటన నాయుడుపేట మండలం మడపలం గ్రామంలో చోటుచేసుకుంది. కృష్ణవేణి (వీనమ్మ) భర్త శ్రీనివాసులు శనివారం రాత్రి 10గంటల సమయంలో ఇద్దరు మద్యం తాగి తగాదా పడ్డారని ఈనేపథ్యంలో అతను భార్యను రాయితో ముఖంపై కొట్టగా ఆమె చనిపోయినట్లు తల్లి పెంచలమ్మ తెలిపింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.





## పిడుగుపాటుకు ఇల్లు దగ్ధం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో శనివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుములు ఉరమడంతో మండలంలోని బండ మీద ఇండ్లు గ్రామానికి చెందిన శ్యామల గంగాధరం ఇంటిపై పిడుగు పడినట్లు స్థానికులు వివరించారు. పిడుగుపాటు కారణంగా ఇంటిలోనే 50 బస్తాల వరి ధాన్యం, 50 కేజీల బియ్యం పూర్తిగా దగ్ధమైందని బాధితులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని కూటం ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిరుపయోగంగా తాగునీటి బోరు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబేడు గ్రామంలో నిర్మించిన బోరు ప్రస్తుతం మరమ్మతుకు గురై నిరుపయోగంగా మూలన పడింది. దీంతో గ్రామస్తులు త్రాగు నీటి కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 10రోజులు గడుస్తున్నప్పటికీ నిరుపయోగంగానే ఉందని గ్రామస్తులు అంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి బోరు మరమ్మత్తు చేపట్టి వినియోగంలోకి తీసుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోయకొండపై కిక్కిరిసిన భక్తజనం

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ క్షేత్రమైన బోయకొండపై ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. వేసవి సెలవులు కావడంతో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ ఇతర ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు కొండకు తరలివచ్చారు. దీంతో ఎక్కడ చూసినా భక్తజన సందోహం నెలకొని ఉంది. ముఖ్యంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూలైన్‌లన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొండ దినాన్ని పురస్కరించుకుని ఉదయాన్నే అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో గంగమ్మకు విశేషాలు అభిషేకము అలంకరణ గావించారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం క్యూలైన్లలో పెద్ద భోగం చిన్న భోగం వద్ద కొండకింద యాత్రికుల వసతి సౌకర్యాలను సమకూర్చారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు.



## 21న మండల సర్వ సభ్య సమావేశం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఈనెల 21న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ మధు సూదన్ రెడ్డి తెలిపారు. రొంపిచెర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు మండల అభివృద్ధి పై నివేదికలతో హాజరు కావాలని కోరారు. అలాగే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ మెంబర్, అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.



## ముత్యాలమ్మ చాటింపు కలశం ఊరేగింపు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు గుణశేఖర్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ అమ్మవారి చాటింపు కలశం ఊరేగింపు జరిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ముత్యాలమ్మ వారి జాతర మహోత్సవమును అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు అమ్మవారి కలశం ఊరేగింపు, సాయంత్రం 6గంటలకు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చౌడేశ్వరి దేవాలయంలో జ్యోతి మహోత్సవం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో చౌడేశ్వరి దేవాలయం నందు జ్యోతి మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేకం నిర్వహించారు. పది గంటలకి హోమం కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకి భక్తులకు అన్నదానం కార్యక్రమం కీర్తిశేషులు మాలే వెంకటరత్నం భార్య చౌడమ్మ కుమారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం ప్రవీణ్ కుమార్ నాగేందర్ రాంబాబు పాల్గొన్నారు పేరుమీద నిర్వహించారు. సుమారు 200 మందికి





భోజనం ఏర్పాటు చేసి ఆలయ కమిటీ సభ్యులు చెన్నకేశవులు వెంకటకృష్ణ చంగల్ రాయులు ఎర్రయ్య తొగట వీర క్షత్రియ జిల్లా అధ్యక్షుడు మందపల్లి బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తాము తొగటవీర క్షత్రియ కుల భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులతో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు ఈ కార్యక్రమాన్ని భక్తి శక్తులతో పాల్గొన్నారు రాత్రి అమ్మవారిని జ్యోతి ఉత్సవం ఊరేగిస్తూ భక్తులు హారతులు అమ్మవారిని కొలుస్తారు ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు రాంబాబు నాగేంద్రబాబు రెడ్డన్న శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు అమ్మవారికి ప్రధాన అర్చకులు స్వాములు అలంకరణతో నిర్వహించారు జరిగినది.

## గ్రామ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చిత్తూరు రూరల్ మండలంలో తెదేపా గ్రామ కమిటీల ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో... ఎన్నికల పరిశీలకులు పి. సునీల్ కుమార్, ఉన్నం మారుతి పర్యవేక్షణలో చిత్తూరు రూరల్ పరిధిలో కుర్చివేడు, తాళంబేడు, చింతలగుంట, దిగువమాసాపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. పంచాయతీ ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులతో సహ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్, మండల కన్వీనర్ శశికర్ బాబు, కార్యదర్శి రఘు, మాజీ ఎంపీపీ జయచంద్రనాయుడు, జిల్లా తెదేపా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## వాహనాలు తనిఖీలు

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కోట మండలం చిట్టేడులో రహదారిపై ఆదివారం వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ బాషా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆయన వెంట కోట సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## టీడీపీ పట్టణ అధ్యక్షుడుగా 786 రఫీ ఏకగ్రీవం

**పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు**

**మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రమణ్యం సారధ్యంలో టీడీపీ పట్టణకమిటీ సమావేశం నిర్వహించారు. నాయుడుపేట మున్సిపల్ వైస్‌చైర్మన్ 786షేక్‌రఫీని పార్టీ పట్టణ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నాయకులు, కార్యకర్తలు ఎన్నకున్నారు.

**పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు: మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం...** తెలుగుదేశం పార్టీ కోసం, కార్యకర్తల కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన వారికి పార్టీ పదవులు వస్తాయని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మండల పట్టణ అధ్యక్షులు ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే నాయుడుపేట పట్టణ అధ్యక్షులుగా షేక్ రఫీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో షేక్‌రఫీ క్రియాశీలకంగా వ్యవహరించి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విజయం కోసం కృషి చేశాంన్నారు. మరో ఆరు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్ని కల్లో పట్టణ పార్టీ నాయకులందరి సహకారంతో నాయుడుపేట మున్సిపాలిటీలో తెలుగుదేశంపార్టీ జెండా ఎగురవేయాలని సూచించారు.

**టీడీపీ గెలుపుకు కృషి చేస్తా : టీడీపీ పట్టణ అధ్యక్షులు రఫీ**

మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను కచ్చితంగా నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెసల కిషోర్‌బాబు, పసల గంగా ప్రసాద్, నానబాల సుబ్బారావు, శోభన్ నాయుడు, నారాయణ, కరీంబాయి చెంచయ్య, పొట్లపూడి రాజేష్, మైలారి రాజశేఖర్, మైలారి అశోక్, గుంటూరు లక్ష్మయ్య, జి.వి.ఆర్ నాయుడు, మొండెం బాబు, మల్లం రవికుమార్, పాజర్ల లోకనాదం, పసల చంగయ్య చెందేటి సుజాత, హైమావతి, పలువురు టిడిపి బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.



# మన దేశ సనాతన ధర్మాన్ని అనుసరిస్తున్న ప్రపంచం

## –స్విమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్వీ కుమార్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమష్టి కుటుంబం, ఆలయ వ్యవస్థ కనుమరుగవుతున్న తరుణంలో..ఆ బాధ్యతను రామకృష్ణ మిషన్ ఆశ్రమం చేపట్టిందని స్విమ్స్ డైరెక్టర్,వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆర్వీ కుమార్ ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు.రామకృష్ణ మిషన్ ఆశ్రమం నిర్వహించిన సంస్కార శిబిరం 2025 ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దీనికి ముందు విద్యార్థులు తమ తల్లిదండ్రుల కు పాదాలను కడిగి, వేదమంత్రాలు పఠిస్తూ పూలతో పూజలు చేశారు. తరువాత ఆయన మాట్లాడుతూ కోవిడ్ వ్యాపించి మానవాళి మనుగడను ప్రశ్నార్థకం చేసిందని, అరకొర వసతులు ఉన్న మన దేశం తుడిచి పెట్టుకుని పోతుందని అనేక మంది భయపడ్డారని అన్నారు అయితే మన ప్రాచీన పద్ధతులు, సనాతన ధర్మాలు భారత దేశాన్ని కోవిడ్ నుంచి సంరక్షించిదని తెలిపారు. మన దేశ ప్రాచీనత, సనాతనాలను నేడు ప్రపంచం అనుసరిస్తోందని చెప్పారు. పిల్లలను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడం, దేశాభివృద్ధికి పాటు పడేలా చేయడం తల్లిదండ్రుల బాధ్యత అని అన్నారు. దీనిని నేడు రామకృష్ణ మిషన్ ఈ శిబిరం ద్వారా చేపట్టిందని తెలిపారు. పిల్లలలో పోటీతత్వం ఉండరాదని, తనలోనే ఆనందం పొందే గుణం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థుల్లో సంస్కరణలు తల్లిదండ్రుల ద్వారా సంక్రమించాలని సూచించారు. గౌరవ అతిథి ఎస్వీ ఆయుర్వేదిక్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పీ. మురళీకృష్ణ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం కలిగిన వారి చరిత్రే ప్రపంచ చరిత్ర అన్న స్వామి వివేకానంద మాటలను గుర్తు చేశారు. శ్రద్ధ, అచంచల విశ్వాసంతో లక్ష్యాలను అధిగమించి చరిత్ర సృష్టించగలరని తెలిపారు. నచికేతుడు, ధృవుడు, ప్రహ్లాదుడు, మార్కండేయుడు లాంటి వారు దృఢ సంకల్పంతోనే చరిత్ర సృష్టించ గలిగారని అన్నారు. విద్యార్థులు డబ్బు సంపాదించే యంత్రాలుగా కాకుండా, సౌశీల్యాన్ని నేర్పించగలిగే విద్యాభ్యాసం వారికి అవసరమని వివేకానందుడులు చెప్పారని గుర్తు చేశారు. ఆశ్రమం కార్యదర్శి స్వామి సుకృతానంద తన అధ్యక్షోపన్యాసంలో తల్లిదండ్రులు, గురువు రూపంలో భగవంతుడు ఉంటారని అన్నారు. విద్యార్థులు స్వయంగా ఎదిగి తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అలా విద్యార్థులను తీర్చిదిద్దడంలో భాగంగా తాము ఈ చిన్న ప్రయత్నం చేశామన్నారు. శిబిరంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఆశ్రమం సహాయ కార్యదర్శి స్వామి సత్వస్థానంద వందన సమర్పణ చేయగా, వాలంటీర్ సుధాకర్ రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు అఖిలానంద, హిమబిందు, సుధాకర్, వేణు, పావని, పార్తీబన్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అభినయ్ రెడ్డి డ్రామాలు తిరుపతిలో ఆపాలి

## డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ

**తిరుపతి, (ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** వైసిపి నేత భూమన అభినయ్ రెడ్డి ఆదివారం తెల్లవారు జామున మద్యం షాపుల వద్దకు వెళ్లి డ్రామాలు చేయడం ఆపాలని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ తెలిపారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ మద్యం షాపుల వద్దకి ముందుగానే తన మన సులని పంపించి మీరు మద్యం తాగినట్టు నటించండి నేను మద్యం షాపులు తనిఖీ చేసినట్టు తిరుపతి పవిత్రతను ఎన్‌డిఏ ప్రభుత్వం అపవిత్రం చేస్తోందని నాన్న హంగామా సృష్టించడం సరికాదన్నారు. భూమన కుటుంబం డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. డ్రామాల పర్యావసనమే మిమ్మల్ని 63 వేల ఓట్లతో తిరుపతి ప్రజలు ఇంటికి పంపించిన మీకు ఇంకా బుద్ధి రాలేదా అని ప్రశ్నించారు. మీకు ఇంకనూ జ్ఞానోదయం కాకపోతే భగవంతుడే మిమ్మల్ని కాపాడాలని, ఇలాంటి డ్రామాలు ఆపమని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. టిడిపి తిరుపతి పార్ల మెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో తిరుపతిలో మీరు చేసిన భూకబ్జాలు అవినీతి అక్రమాలు,దాడులు ప్రజలు మరిచిపోలేదని. వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో తిరుపతిలో బార్లు దగ్గర మామూలు వసూలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. వైసిపి హయాంలో 24 గంటలు బార్లు తెరిపించి వ్యాపారం చేసింది మీరు కాదా అని ఆరోపించారు. చివరికి తిరుపతిలో యువకులందరినీ మత్తుమందుకు బానిస లు చేసి వాళ్ల జీవితాలను నాశనం చేసింది తిరుపతి ప్రజలు ఎవరు మరిచిపోలేదని గుర్తు చే శారు. ఇకనైనా భూమన కుటుంబం డ్రామాలను కట్టిపెట్టి నోరు అదుపులో పెట్టుకొని వ్యవహ రించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్‌వివిఎం శ్రీధర్. సుబ్బు యాదవ్. రవితేజ నాయుడు. నాగ ప్రతాప్. రూపేష్. ధనుంజయ్. టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమర్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని ముదరం పల్లె పంచాయతీ కేంద్రంలో 47 మంది లబ్ధిదారులకు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆదివారం ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ముదరంపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం అంచలంచలుగా అమలు చేస్తు మరోవైపు అభివృద్ధిని చేపడుతోందన్నారు.2022 సంవత్సరం ఒంగోలు సమీపంలో జరిగిన మహానాడు కార్యక్రమానికి వెళ్లి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సి. కృష్ణమూర్తి కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద రూ. 5 లక్షల ఆర్థిక సాయం చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ రెడ్డప్ప, మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి , నాయకులు ఆనంద్,చలపతి, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రోజా రెడ్డి, వేమా రెడ్డి, నాగరాజు రెడ్డి, జయరాం రెడ్డి లతోపాటు మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# భారత సైన్య పోరాట ఫలితమే ఆపరేషన్ సింధూర్ విజయం

## – ఘనంగా తిరంగా ర్యాలీ : పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మన భారత దేశ సైనికుల వీరోచిత పోరాట ఫలితమే ఆపరేషన్ సింధూర్ విజయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యవేడు తిరంగా ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే సహా ప్రజలందరూ జాతీయ జెండాలు చేతబూని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రారంభమైన తిరంగా ర్యాలీ సైన్యానికి మద్దతుగా నినాదాలు చేస్తూ టవర్ క్లాక్ వరకు చేరుకుంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత సైన్యానికి దేశంలోని ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. సైన్యం లోని ప్రతి ఒక్కరు తమ ప్రాణా లను లెక్కచేయకుండా, వారి కుటుంబాన్ని సైతం వదలి యుద్ధంలో పోరాడి ఈ విజయాన్ని దేశానికి అందించారన్నారు. మన దేశ సైన్యం దెబ్బకు ఉగ్రవాద పాకిస్తాన్ విలవిలలాడి కాళ్ల బేరానికి వచ్చిన సంగతిని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వారి సేవలు వృధా పోకూడదని, భారత ప్రజలు అందరూ ఐకమత్యంగా ఉంటూ మన శత్రుదేశాలకు బుద్ధి చెప్పే విధంగా నడుచుకో వాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అలాగే ఈ యుద్ధంలో మరణించిన వీర సైనికులకు ఎమ్మెల్యే శ్రద్ధాంజలి ఘటించారు. యుద్ధంలో మరణించిన వారి కుటుంబాన్ని భారత ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, వారి త్యాగం చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుల మతాలకు అతీతంగా భారీ సంఖ్యలో ప్రజలు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలపడం విశేషం.

# మంత్రి నాదెళ్లని కలిసిన వేణుగోపాల్ రెడ్డి

**పుంగనూరు మేజర్‌న్యూస్:** తెనాలి పర్యటన లో జనసేన పార్టీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్‌ని పుంగనూరు జనసేన పార్టీ నాయకులు డా.వేణు గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుంగనూరు నియోజకవర్గంలో పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయాలని ఆయనతో చర్చిం చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్‌రెడ్డి, చిత్తూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, నరేంద్ర రెడ్డి, నారాయణరెడ్డి రూరల్ అధ్యక్షుడు విరూపాక్షి, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, సోమల మండల అధ్యక్షుడు నాగ భూషణ్, హరి నారాయణ, రఘు, పాముల హరి, చిన్నా, జావెద్, మండల ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో మాజీ ప్రధాని హెచ్డీ దేవెగౌడ, రేవణ్ణ, ప్రముఖ సినీ కథానాయకి ఐశ్వర్య రాజేష్, సినీ కథానాయకుడు వైభవ్, ప్రముఖ సినీ జంట ఆది పెన్నిశెట్టి నిక్కీ గల్రాని దంపతులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల ఆది పెన్నిశెట్టి మీడియాతో మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉంద న్నారు. మూడవ వివాహ వార్షికోత్సవం కుటుంబ సభ్యులతో కలిసి రావడం మరింత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. డిస్కో, మరగదమణిలో నిక్కి నేను కలిసి నటిస్తుమని అన్నారు. వివిద వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నామని తెలిపారు. అలాగే వేంకటేశ్వర స్వామి వారిని టీమ్ ఇండియ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శన అనం తరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించా చారు. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే స్వామి వారిని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి దర్శించుకు న్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో కొన్ని సమస్యలు ఎదురవుతూ వస్తున్నాయని చెప్పారు. దేశానికి, భారత సైన్యానికి, ప్రధాని మోదీకి మరింత ధైర్యం, బలాన్ని ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ అంశానికి మోదీ ఎండ్ కార్డ్ వేసే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు.









## దేశం తీర్థం పుచ్చుకున్న సర్పంచ్, వార్డు సభ్యులు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మరాజు పల్లి పంచాయతీలో పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామస్థులు వైకాపాను వీడి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అమ్మరాజు పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వర్ణమ్మతో పాటు కుటుంబీకులు మరియు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు రెడ్డెప్ప, లక్ష్మమ్మ, కస్తూరమ్మ, శాంతమ్మ, గ్రామానికి చెందిన గంగిరెడ్డి, సుబ్బారెడ్డి, తలారి రెడ్డెప్ప, రాజారెడ్డి, రమేష్ రెడ్డి, మునిరత్నం, వెంకటేశులు, రమణలతో కలసి 50 మంది కి ఎమ్మెల్యే కండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ సమన్వయంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్, చలపతి, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రోజా రెడ్డి,శ్రీ రాములు, నాగరాజు రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికుల ధైర్య సాహసాలు ఎనలేనివి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** భారత సైనికుల ధైర్య సాహసాలు ఎనలేని బిజెపి ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కాయం హరినాద్ రెడ్డి కొనియాడారు ఆదివారం రామచంద్రాపురం కూడలిలో భారత సైనికులకు మద్దతుగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సైన్యం బాక్సర్హద్దులో చేపట్టిన సింధూరపరేషన్ ఎంతో సాహసోపేతమైన నిర్ణయం అన్నారు భారతీయుల ధైర్య సాహసాలకు సింధు ఆపరేషన్ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు ప్రతి భారత పౌరుడు మన సైన్యానికి అండగా నిలిచి విదేశీ శత్రువులను తరిమికొట్టాలన్నారు భారత సైనిక శక్తి ప్రపంచ దేశాలకు తెలియజేసిన ప్రధానమంత్రి మోడీని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి జనసేన మండల అధ్యక్షుడు సంజీవ హరి టిడిపి నాయకులు జనార్దన్ చౌదరి నర్సింహారెడ్డి ఆవులు సిద్ధయ్య తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి బిజెపి నాయకులు సందేశ్వర్ రెడ్డి మున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లాద్ కుమార్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ప్రోటోకాల్ ఏ.ఈఓ సతీష్ మాలిక్ స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.

## బంగారమ్మ ఆలయంలో తులాభారం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామదేవత శ్రీ బంగారం ఆలయంలో ఆదివారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెదురుకుప్పం చెందిన ధనమ్మ గారి మనవడు, చిరంజీవి కౌశిక్ రెడ్డికి తులాభారం నిర్వహించడం జరిగినది. ఈ తులాభారం ద్వారా దేవస్థానానికి రూ. 2501ల తులాభారం వచ్చిన నగదును దేవాలయ కార్యక్రమాలకు వినియోగించ నున్నట్లు దేవస్థానం అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు రంగనాథ మొదలియార్ ,చంద్రశేఖర్ పిళ్ళై రామిశెట్టి రాజశేఖర్, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ జిఎంపి నూతన కమిటీ ఎన్నిక

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం హాస్పిటల్ లో ఆదివారం ఏపీ జిఎంపి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్) సభ్యులు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంజీఎం హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ .వివేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జీఎంపీ సభ్యులకు గుండెకి సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు.



అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి డివిజన్ ఏపీ జిఎంపి అధ్యక్షులుగా ఎం. వెంకటేశ్వర్లు,జాయింట్ సెక్రటరీగా టి.సురేష్ రెడ్డి, ట్రెజరర్‌గా వీరయ్య ,ఎగ్జిక్యూటివ్ కమిటీగా మెంబర్లగా రాంబాబు, బాలాజీ, తులసమ్మ, నాగరాజు నాయుడు, రాజేంద్ర కుమార్ రెడ్డి, ఎస్ ఎం భాషలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే ఎన్ రాజు, జిల్లా సెక్రెటరీ ఏడుకొండలు, అసోసియేషన్ సీనియర్ సభ్యులు మోహన్, శివశంకర్ ,మాల్యాద్రి, కళ్యాణ్ రాజు అధిక సంఖ్యలో జి ఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్వీయు వీసీగా బీసీ ప్రొఫెసర్లనే నియమించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ గా అర్హులైన బీసీ ప్రొఫెసర్లను నియమించాలని ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ బీసీ కులాల సమన్వయ కమిటీ నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వివిధ బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశమయ్యారు.బీసీ కులాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కేతే నారాయణస్వామి గౌడ్ మాట్లాడుతూ 70 సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం భారత దేశంలోనే విశిష్టమైన గుర్తింపును కలిగి ఉన్నది. ఇక్కడ విద్యనభ్యసించినవారు దేశంలో వివిధ రంగాల్లో స్థిరపడ్డారు తెలుగుదేశం పార్టీ పరిపాలనలో ఎస్వీయుకు ఇప్పటివరకు రెగ్యులర్ వైస్ ఛాన్సర్ పదవిని బీసీ ప్రొఫెసర్లకు ఇవ్వలేదు. త్వరలో నియమించబోయే రెగ్యులర్ వైస్ ఛాన్సర్ పదవిని ఎస్వీయూలో అర్హులైన బిసి ప్రొఫెసర్లకు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తిరుపతి కేంద్రంగా కోరారు. బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ యూనివర్సిటీలో పూర్తి అవగాహన ఉన్న బీసీ ప్రొఫెసర్స్ ను విసిగా నియమిస్తే త్వరితగతిన యూనివర్సిటీ అభివృద్ధి చెందుతుందని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ అమరావతిలో యూనివర్సిటీ సెర్చ్ కమిటీ సమావేశమవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎస్వీ యూనివర్సిటీకి అర్హులైన బిసి ప్రొఫెసర్లను వి సి గా నియమించి బీసీలకు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు . బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తురక అమర్నాథ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నామినేటెడ్ పదవులలో బీసీలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఎస్వియుకు బీసీ లను వి సి గా నియమించాలని కోరారు. నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బుజ్జి బాబు మాట్లాడుతూ నామినేటెడ్ పదవులలో బీసీలకు 50 శాతం కేటాయించాలని ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ పదవి బీసీలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్, గాండ్ల సంఘం నాయకులు సాకం ప్రభాకర్, వడ్డెర సంఘం రాయలసీమ అధ్యక్షులు విడగొట్టి రమణ, దాసరి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, గౌడ సంఘం జిల్లా చైర్మన్ ఈశ్వరయ్య గౌడ్, జంగమ సంఘం జిల్లా అధ్యక్షులు భరత్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెల నాగరాజు, బాలాజీ వడ్డెర సంఘం అధ్యక్షులు బాలాజీ, శేఖర, మునిరత్నం, దీపక యాదవ్ ,శ్రీనివాసులు గాండ్ల తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌బిబి వినియోగదారులకు బంపర్ ఆఫర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్‌బిబి (శ్రీ బాలాజీ బ్రిక్స్ ఇండస్ట్రీస్) సంస్థ అవతరించి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తమ వినియోగదారులకు బంపర్ ఆఫర్ ను ప్రకటించారు. తమ వినియోగదారులకు ఇటుకల ఫ్యాక్టరీ వద్ద ఒక ఇటుక రాయి కొనుగోలు ధర ఎనిమిది రూపాయలు అని తెలిపారు. ఆదివారం ఎస్ బి బి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సింధూర పార్క్ హెూటల్‌లో ఘనంగా వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కె.వి చౌదరి మాట్లాడుతూ ఎస్‌బిబి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 12 రూపాయలు ఉన్న ఒక ఇటుక రాయును 8 రూపాయలకే ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అది తమ ఇటుక ల ఫ్యాక్టరీ వద్ద కొనుగోలు చేస్తే 8 రూపాయలకే లభిస్తుందని, ఒక్క రూపాయి రవాణా చార్జీ ఉంటుందని, మరొక రూపాయి టాక్స్ చెల్లించాల్సి ఉంటుందని,ఈ ఆఫర్ ఈనెల 31వ తేదీ రాత్రి 8 గంటల వరకే ఉంటుందన్నారు. ఇటుకురాళ్లు కావలసినవారు అడ్వాన్సు డబ్బులు చెల్లించి రసీదు పొంది తీసుకోవాలని కోరారు. ఈ బంపర్ ఆఫర్ ను తమ వినియోగదారులు సద్వినియం చేసుకోవాలన్నారు. 1985లో ఎస్ బి బి పేరుతో ఇటుకుల తయారు ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులకు నాణ్యమైన ఇటుకురాయిలు ఇవ్వడం వల్ల తమకు మంచి పేరు రావడం జరిగిందన్నారు.




దీంతోపాటు హెూటల్ ఇండస్ట్రీ, బిల్డింగ్ నిర్మాణ ఇండస్ట్రీ, మెడికల్ ఇండస్ట్రీలో కూడా నాణ్యమైన సేవలు వినియోధాలకు అందిస్తున్నామని అన్నారు. తమ సంస్థలో కష్టపడి పనిచేసిన వారికి కూడా తగిన గుర్తింపు తాము ఇస్తున్నట్టు వెల్లడించారు. తాము 40 సంవత్సరాల వరకు విజయవంతంగా తమ వ్యాపారాలు కావడం కారణం తమ కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో ఉందన్నారు. వారి సహకారం వల్లే తాము ఈ స్థాయికి ఎదిగిందన్నారు. తర్వాత ఎస్‌బిబిలో 30 సంవత్సరాలు 15 సంవత్సరాలు 10 సంవత్సరాల నుండి చేసిన సిబ్బందిని తో పాటు మేస్త్రీలు, కూలీలను సత్కరించడం జరిగింది. అంతకుముందు జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన 26 మంది బాధితులకు, సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి బి ప్రతినిధులు కె.శ్రీనివాస చౌదరి, కె.లోకేష్ బాబు, కె. చైతన్య కృష్ణ పాల్గొన్నారు.



## విలువలు నేర్పుతున్న ఉచిత వేసవి తరగతులు

**పలమనేరు, మేజర్ న్యూస్:** వేసవి సెలవుల్లో పిల్లలు సెల్ ఫోన్ లకు అతుక్కుపోకుండా, సాటి పిల్లలతో కలిసి సరదాగా గడుపుతూ, పద్యాలను నేర్చుకుంటూ, కథలు వింటూ, ఆడుకుంటూ,తెలుగు భాషను చదవడం రాయడం నేర్చుకుంటూ ఆనందంగా గడుపుతున్నారు కొంతమంది పిల్లలు. పలమనేరులోని కళామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా తరగతుల్లో 40నుండి 50 మంది విద్యార్థులు ప్రతిరోజూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వీరికి కార్యక్రమానంతరం ప్రతిరోజు నిర్వాహకులు తినడానికి కూడా ఏమైనా ఇచ్చి పంపటం గమనార్హం. నేటి తరానికి విలువలు నేర్పించేటటువంటి ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు రోజూ ఒక పద్యం నేర్పించటం ఒక కథ ద్వారా నీతిని తెలియజేయడం, ఆటల ద్వారా ఉల్లాసాన్ని కలిగించటం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం. లిపి. తులసినాథం నాయుడు, అధ్యక్షులు, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి. బడి ఈడు పిల్లలకు తెలుగు భాష చదవడం రాయడం రాకుండా పోతున్నది. ఇది మంచి పరిణామం కాదు అందుకే తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి ఆధ్వర్యంలో చిన్న చిన్న కథల ద్వారా చదవడం నేర్పిస్తూ, అందంగా తప్పులు లేకుండా ఎలా రాయాలో నేర్పిస్తున్నాం. కె. పుష్ప, కార్యదర్శి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి నేను తెలుగులో బాగా వెనుకబడి ఉండేవాడిని. మా అమ్మ బలవంతంగా నన్ను కళామందిరానికి పంపించింది. వచ్చిన తరువాత ఆసక్తిగా తెలుగు బాగా చదవడం రాయడం నేర్చుకుంటున్నాను. రుద్రేశ్వర్ నాకు పద్యాలు వచ్చేవి కావు. ఇప్పుడు రోజు ఒక పద్యం నేర్చుకుంటున్నాను. వేసవి సెలవులు పూర్తయ్యేలోపు 50 పద్యాలు సులభంగా నేర్చుకోగలనన్న నమ్మకం కలిగింది. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి వారు ఇచ్చిన పద్యాల పుస్తకం నాకు బాగా ఉపయోగపడుతున్నది.యశోవర్ధన్ ఇంట్లో ఎక్కువ సేపు సెల్ఫోన్లో ఆడుకునేవాళ్లం. వేసవి తరగతులకు వచ్చిన తరువాత పద్యాలు నేర్చుకోవడం, కథలు వినడం, తెలుగు పదాలు రాయడం చేస్తున్నాము. నివేద, నిహారిక (కవలలు ) నేను 30 పద్యాలు నేర్చుకున్నాను 100 పద్యాలు నేర్చుకోగల నన్ను నమ్మకం వచ్చింది. రెండు సంవత్సరాలుగా ఈ తరగతులకు క్రమం తప్పకుండా వస్తున్నాను.

## జూన్ 8న నైనేరమ్మ ఆలయం వార్షికోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం డీఎం పురం పంచాయతీ పరిధిలో ఉన్న దేరాకండిగా గ్రామం సమీపంలో ఉన్న శ్రీ నైనే రమ్మ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తీర్మానం మేరకు 08.06.2025 వ తేదీ ఆదివారం శ్రీ నైనే రమ్మ వార్షిక మహోత్సవం నిర్వహించబడునని గ్రామ పెద్దలు నిశ్చయించిరి కావున యావన్మంది భక్తులు విచ్చేసి దైవ కార్యక్రమమును విజయవంతం చేయవలసినదిగా కోరి ప్రార్థిస్తున్నాం, దాతలకు ప్రత్యేక ఆహ్వానం పలుకుతున్నాందేవస్థాన అభివృద్ధికి సహకరించాలన్నారు. పరిసర గ్రామాల ప్రజలకు ద్వారకానగరం సురేంద్ర నగరం దాసరిగుంట డీ ఎం పురం కేఎం పురం ఎస్ఎన్ కండ్రిగ కరవాటి కండ్రిగ మూల కండ్రిగ గొల్ల కండ్రిగ గ్రామ ప్రజలందరికీ మా ఆహ్వానం తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అమ్మవారి పట్టుచీర పంపిణీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** తిరుపతి గంగమ్మ జాతరలో భాగంగా ఆదివారం పలమనేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ సతీమణి పావని గౌడ వారి నివాసం తోటకనము గ్రామానికి వెళ్లి అమ్మవారి చీర, పసుపు కుంకుమ, గాజులను పలమనేరు మాజీ గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ వారి పాలకమండలి ఆధ్వర్యంలో వెళ్లి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, లోకేష్, సతీష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరమ్మకు మాజీ ఎమ్మెల్యే శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని వరదరాజులు గుడి వీధిలో కేబుల్ ఆపరేటర్ మల్లెంకొండ చలపతి తల్లి మల్లెంకొండ రాజేశ్వరమ్మ అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, చింతామణి పాండు తదితరులు సంతాపం తెలియజేశారు.

## యాదవ ఎంప్లాయిస్ సొసైటీ ఏకగ్రీవ ఎన్నిక



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని యాదవ ఎంప్లాయిస్ సొసైటీ కార్యవర్గ సమావేశము శివాలయం వీధిలో ఉన్న కానగలమ్మ ఆలయం ఆవరణంలో (ఆదివారం)ఉదయం జీడి నెల్లూరు నియోజక వర్గ అధ్యక్షుడు జోగి గురుమూర్తి యాదవ్ ఆధ్వర్యంలో మండల ఎస్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యాదవ సమాజ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు, ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు చేయూతని అందించాలని ఈ కార్యక్రమంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా వార్తాల మోహన్ మురళి యాదవ్, అధ్యక్షులుగా ఎద్దల వాసు యాదవ్, ప్రధాన కార్యదర్శి భీమారావు యాదవ్, ఆర్థిక కార్యదర్శిగా వేణుగోపాల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలుగా బంగారమ్మ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జువ్వి మోహన్ మురళి యాదవ్, పాపయ్య యాదవ్, జోగి బాలాజీ యాదవ్, జోగి హరి యాదవ్, సురేష్ యాదవ్ ,మేళం వెంకట కృష్ణ యాదవ్ , జోగి గురు ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ లో చంద్రశేఖర్ నాయుడు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** భారత దేశ జాతి ప్రతిష్ఠను కాపాడుతూ ముష్కరులను అంతంచేసే క్రమంలో శక్తివంచన లేకుండా పాటుపడుతున్న భారత సైన్యానికి మద్ధత్తుగా నిలుస్తూ తెదేపా నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో సత్యవేడు లో గడియార స్థంభం కూడలి వద్ద నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలతో 'తిరంగా' ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ పాకిస్థాన్ ముష్కరులు చేతిలో ప్రాణాలను కోల్పోయిన అమాయక భారత పౌరులకు నివాళులను అర్పిస్తూ, ప్రతికార చర్యగా ఆఫరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని, ముష్కరులను హతం చేసిన భారత వీర జవాన్ల కృషిని భారత సత్తా చాటిన జవాన్ల వీరోచిత పోరాటం దేశం గర్వించదగినదని పేర్కోన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశ భవిష్యత్ కు శ్రేయస్కరంగా చెప్పిన ఆయన దేశ రక్షణలో జవాన్ల పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# బదిలీ నిబంధనలు సవరించాలని కోరుతూ ఈనెల 21న డిఈ ఓ ఆఫీస్ ముట్టడి

## ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు




**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి చేసిన చట్టంలోని అసంబద్ధతలను, పాఠశాల పునర్వ్యవస్థకు సంబంధించిన నిబంధనలను సవరించాలని కోరుతూ ఈనెల 21న చిత్తూరు డి ఈ ఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఈరోజు చిత్తూరులోని ఎన్జీవో హోంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ బాలాజీ, ఏ యం గిరి ప్రసాద్ రెడ్డి, జీవీ రమణ ల ఉమ్మడి అధ్యక్షతన సమావేశమైన ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ ఆ మేరకు తీర్మానం చేసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ 117 జీవోను రద్దు చేయమని రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలన్నీ ముక్తకంఠంతో డిమాండ్ చేసినప్పటికీ,ప్రభుత్వం 117 జీవో రద్దు పేరుతో గతంలో ఆరుగా ఉన్న పాఠశాలలను తొమ్మిది రకాలుగా విభజించిందని,ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు.

పాఠశాల స్థాయిలో ఉన్న భౌతిక, సామాజిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా పాఠశాలలను పునర్వ్యవస్థకించడం జరిగిందని,దీనిద్వారా పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా వచ్చాయని వారు పేర్కొన్నారు. దాంతో పాటు మూడు, నాలుగు, ఐదు తరగతులను మోడెల్ స్కూల్ పేరుతో తరలించడం వల్ల అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోవడంతో పాటు, చిన్న పిల్లలు కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇతర ప్రాంతాలకు చేరుకోవడం కష్టమవుతుందని, దీనిని సవరించాలని కోరారు. అలాగే బదిలీ నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల యొక్క ప్రతిపాదనలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉందని దుయ్యబట్టారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల కేటాయింపుకు సంబంధించి విభిన్న పద్ధతులు అవలంబించారని, వాటిని సరిదిద్దాలని, మోడల్ పాఠశాలకు ఇస్తామంటున్న ప్రధానోపాధ్యాయుల పోస్టులను ఎస్జీటీ నుండి పదోన్నతులు కల్పించి ఇవ్వాలని, హైస్కూల్లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని సవరించి 46 మంది విద్యార్థులకు రెండో సెక్షన్ వచ్చే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రిఫరెన్షియల్ క్యాటగిరీ కింద బదిలీ కోరుకునే ఉపాధ్యాయులకు ఇచ్చిన నిబంధనను సవరించాలని కోరుతూ ఈనెల 21న జరిగే చిత్తూరు డిఈఓ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎస్ బాలాజీ, ఏం గిరి ప్రసాద్ రెడ్డి, జీవి రమణ, చంగ్రాయమండడి, మదనమోహన్ రెడ్డి, రహ్మద్, మునాఫ్, ముత్యాల రెడ్డి, మణిగండన్, మునీర్ అహమ్మద్, కె ఎస్ కన్నన్,దొడ్డ ఉమామహేశ్వర్, కిరణ్ కుమార్, చిట్టిబాబు, గోవిందస్వామి, విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మంజునాథ్ గుప్తా, నాగరాజరెడ్డి, రెడ్డప్ప నాయుడు, దండు రామచంద్రయ్య,ఎస్పీ బాషా, మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దేవరాజు రెడ్డి, పార్థసారథి, జగదీష్, హైదర్ బాషా, శిబ్బాల కిరణ్ కుమార్, అన్ని సంఘాల నుండి 100 మంది పైచిలుకు సభ్యులు పాల్గొన్నారు.

# 33 సంవత్సరాలుగా కోర్టులో ఉన్న కేసుల పరిష్కారం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని తుంబపాలెం గ్రామానికి చెందిన రెడ్డప్ప ధనమ్మ ఎర్రయ్య మనోహరమ్మ భరత్ చిన్నమ్మ వీరి భూములు తుంబ రెవెన్యూలోని సర్వే నంబరు 67/3,లో విస్తీర్ణం 1.44 సెంట్లు, 65/3 లో 2.20 సెంట్లు 66/1 లో 50 సెంట్లు మొత్తము 4.14 సెంట్లు భూమిపై చిత్తూర్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ కోర్ట్ నందు నెంబర్ 106/ 2012 సంవత్సరం కేస్ నెంబర్ 257/ 1990 ప్రకారం కోర్టులో కేసు జరుగుగుతున్నది. వై. సరస్వతమ్మ భర్త( లేట్) మొగిలప్ప అను ఆమెపై ఎలాంటి ఆన్లైన్ రికార్డులు చేయవద్దని బంగారుపాళ్యం తాసిల్దార్ కు విఆర్ఓ కు తెలిపిన తెలిపిన సరస్వతమ్మ



పై రికార్డులు లేకపోయినా హైకోర్టు న్యాయవాది బుస్సా రాజేంద్రనాయుడు ఆదేశాల మేరకు సర్వే భూములపై చిత్తూరు కోర్టులో హైకోర్టులో కేసులు నడుస్తున్న బంగారుపాలెం తాసిల్దార్ చట్టాన్ని ఉల్లంఘించి సరస్వతి అనేఆమె పై పట్టా మార్పిడి చేసినారు. సరస్వతమ్మకు ఎలాంటి రికార్డులు లేవు. సరస్వతమ్మ పై పట్టా మార్పిడి చేసుకుని బుస్సా రాజేంద్రనాయుడు బ్రహ్మ భూమిని తమ భూమిని కాజేయాలని ప్రయత్నిస్తున్నాడని సదరు భూమి అనుభవంలో 1990 నుండి 2025 వరకు మా సాగులోనే ఉన్నదని ధనమ్మ తెలిపారు. బుస్సా రాజేంద్ర నాయుడు అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని మాపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని మమ్మల్ని మా కుటుంబ సభ్యుల ను బెదిరిస్తున్నారు. తమ తాతల తరం నాటి భూమిని రెండు ఎకరంలకు పైగా కాజేయాలని అడ్వకేట్ బుస్సా రాజేంద్రనాయుడు చూస్తున్నారని దీనిపై తమకు న్యాయం చేయాలని భరత్ ఆరోపించారు. మా కుటుంబ సభ్యులపై నాపై తప్పుడు కేసులు పెట్టి మమ్ములను బాధిస్తే మా కుటుంబ సభ్యులందరూ కలిసికట్టుగా ఆత్మహత్య చేసుకుంటామని మా ఆత్మహత్యలకు రాజేంద్రనాయుడు బాధ్యుడని వారు తెలిపారు. దీనిపై త్వరిత గతిన మండల తాసిల్దార్ విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు విన్నవించారు.

# అఖిల భారత యాదవ మహాసభ జోనల్ సమావేశం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి కృష్ణ మందిరం నందు డాక్టర్ చంద్రశేఖర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సదరు సమావేశానికి సోంప్రకాష్ యాదవ్ ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్, డాక్టర్ మునస్వామి యాదవ్ డిస్టిక్ జోనల్ సెక్రెటరీ,,, శ్రీమతి మహేశ్వరి రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షురాలు,, పాల్గొని యాదవుల యొక్క అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించడమైనది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన యాదవ్ సోదరులతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ శ్రీ కాళహస్తి డివిజన్ ఇంచార్జ్‌గా కామేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర యాదవ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ యాదవ అభ్యున్నతికి శక్తివంచన లేకుండా తన వంతు సాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది,, సమావేశంలో శ్రీకాళహస్తిలో యాదవ కళ్యాణమండపం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలపడం అయినది. ఈ సమావేశానికి డాక్టర్లు, ఉపాధ్యాయులు, లాయర్లు, ఇంజనీర్లు, ప్రజా ప్రతినిధులు దాదాపు 400 మంది పాల్గొని విజయవంతం చేయడమైనది. ఈ సందర్భంగా నరసింహ యాదవ్‌ని ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమములో డాక్టర్ చంద్రయ్య యాదవ్, డాక్టర్ ఉమాపతి యాదవ్, అక్షింతల. బలరాం యాదవ్,మేకల జయరాం యాదవ్, దత్తాత్రేయ యాదవ్, వంకాయల రమణ య్య యాదవ్, డాక్టర్ ప్రవీణ్ యాదవ్, మణి యాదవ్, ధర్మయ్య యాదవ్, ఎన్జీవో నాయకులు చెంచురత్నం యాదవ్ పాల్గొన్నారు.



# వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారికి సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల సేవ కొలువు పంచాంగ శ్రవణ, అర్చన, మొదటి గంట, భక్తాంజనేయ స్వామికి అభిషేకం, సర్వదర్శనం, సైన్యాధిపతి ఉత్సవ సమర్పణ, శుద్ధి రాత్రి గంట, సర్వ దర్శనం, ముత్యం గ్రామం, సైన్యాధిపతి తిరుమడ వీధి ఉత్సవం, అంకురార్పణ, యాగశాల వైదిక కార్యక్రమాలు, నిర్వహించి ఉత్సవమూర్తులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలికి మట్టితో బొమ్మను తయారుచేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం వేద పండితులు ఘనంగా నిర్వహించారు, అనంతరం శుద్ధి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా గ్రామం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయాధికారి సురేష్ కుమార్, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు, శబరినాథ్, దాశరధి, తరుణ్, ధనవంతురి, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వర్ణరథంపై ఊరేగిన కల్యాణ వేంకటేశ్వరుడు

(మొదటిపేజీ తరువాయి)

పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ పి.వరలక్ష్మి, ఈఈ జగన్మోహన్ రెడ్డి, డిప్యూటీ ఈవో దామోదరం, ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ వి.రమేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు డి.మునికుమార్, ఎం ధోనీ శేఖర్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# టీటీడీకి రూ.20లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

టీటీడీ శ్రీబాలాజి ఆరోగ్య వరప్రసాదిని పథకానికి ఆదివారం రూ.20లక్షలు విరాళం అందింది. వైజాగ్‌లోని హిందూస్తాన్ అసోసియేట్స్‌కు చెందిన మస్తాన్ రావు కుటుంబ సభ్యులతో కలసి ఈ విరాళం అందించారు. ఈ మేరకు దాత విరాళం డీడీని తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యలయంలో అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి అందజేశారు. దాతను అదనపు ఈఓ అభినందించారు.

# తమిళనాడు చోరీ దొంగలు అరెస్ట్

## 216 గ్రా బంగారం, 650 గ్రా వెండి, కారు, స్కూటర్ స్వాధీనం



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** తాళాలు వేసిన ఇండ్లలో చాకచక్యంగా చోరీలు చేస్తూ జల్సాలు చేసే తమిళనాడు ముఠాను పూతలపట్టు పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్ కుపంపించారు. పోలీస్ కథనం మేరకు వివరాలు. పూతలపట్టు పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రాయపాటి జయరాం నాయుడు, చిన్న స్వామి నాయుడు(లేట్) వీళ్ళ కుటుంబ సభ్యులు బెంగళూరులో ఉన్నారు. జయరాం నాయుడుకు ఆరోగ్యం బాగాలేక మే మొదటివారంలో బెంగళూరుకు తీసుకెళ్లారు. మే 5వ తేదీ అర్ధరాత్రి దాటాక తమిళనాడు చెందిన దొంగలు స్కూటర్లో వచ్చి జయరాం నాయుడు. చిన్న స్వామి నాయుడు ఇంటి తాళాలు తీసేసి ఇండ్లలో ఉన్న 216 గ్రాముల బంగారం. 650 వెండి తీసుకొని జీడీ నెల్లూరుకి స్కూటర్లో వెళ్లి అక్కడ స్కూటర్ను వదిలేసి. వారు తెచ్చిన ఎర్టిగా టీఎన్ 87 డీ 3448 కారులో తమిళనాడు వెళ్ళిపోయారు. మరుసటి రోజు ఉదయం కుటుంబ సభ్యులు ఇళ్ల తాళాలు దృశ్యాలను చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూతలపట్టు సీఐ కృష్ణ మోహన్ కేసు కట్టి జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాలు మేరకు 14 రోజులుగా తన బృందంతో దర్యాప్తును ముమ్మరం చేశాడు. నేపథ్యంలో ఆదివారం రంగంపేట క్రాస్ వద్ద సమాచార మేరకు కారులో వస్తున్న దొంగలను పట్టుకున్నారు వీరిని విచారించగా రెండు ఇండ్లలో చోరీలు చేసింది మేమే అని ఒప్పుకున్నారు. మీరు కారు స్కూటర్ ని చోరీలకు వాడుకున్నారు. స్కూటర్ల వెళ్లడం చోరీలు చేసి కారులో పరారవ్వడం చేసేవారు. తమిళనాడు కి చెందిన వీరిపై అనేక కేసులు ఉన్నాయి. జైలుకు వెళ్లడం మరల రావడం దొంగతనాలు చేయడం ఇదే వృత్తిగా వీళ్లు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. తమిళనాడు చెందిన కె యువరాజ్(32) మగరాల. ఎంజీఆర్ వీధి గ్రామం. తిరువల్లూరు జిల్లా. మురుగన్ (27) వినాయక నగర్ కోవెల్ స్ట్రీట్. దానాకులం గ్రామం ఉత్తుకోట తాలూకా. తిరువల్లూరు జిల్లా. పి.రాజు (38) మీటువీధి. పెట్టానిపురం. అరసు రెడ్డి తాలూకా. మధురై జిల్లా. ఈ.శ్రీకాంత్(22) యూనియన్ కార్పొరేషన్ కాలనీ. కొండ గయ్యూరు. చెన్నై118 యువరాజ్ ఆటో డ్రైవర్. మురుగన్ వెల్డింగ్ పని చేసేవాడు వీరిపై 34 కేసులు ఉన్నాయి. వీరు జైలుకు వెళ్ళినప్పుడు రాజుని. శ్రీకాంత్ ని జైల్లో పరిచయం చేసుకొని వీరిని కూడా దొంగతనాలు ఎలా చేయాలనేది నేర్పించేవారు. ఆదివారం వీర వద్ద నుండి బంగారం గోల్డ్ ని కారు స్కూటర్ని డి.ఎస్.పి సాయినాథ్. సీఐ స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు.బంగారం విలువ 20 లక్షలు వెండి రూ. 70 వేలు బంగారం వెండి కారు స్కూటర్ విలువ రూ 30 లక్షలు ఉంటుంది. 14 రోజుల్లో చాక చక్యంగా దొంగలను పట్టుకున్న సిఐన కృష్ణ మోహన్ ఏఎస్ఐ దేవరాజు రెడ్డి. హెడ్ కానిస్టేబుల్ రవికుమార్. శ్రీనివాసులు సుధాకర్. సిబ్బంది వేణు గోపాల్ రెడ్డి. రమేష్. గణేష్. ధర్మారావు. ప్రకాష్ ప్రసాద్ తదితరులను ఎస్పీ డిఎస్పి అభినందించారు.






జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116